## గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహన్

## మరియు

## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.టి అమరనాథ్ గౌడ్

## ఎఫ్.సి.ఏ.నెంబరు.54/2006

తీర్పు:(గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సిం చౌహాన్ చే చెప్పబడిన)

గౌరవ న్యాయమూర్తి, క్రూరత్వము మరియు విడిచివెళ్ళుట అను కారణములపై ప్రతివాది-భర్త పక్షములో విడాకులు మంజూరు చేసిన, గౌరవ కుటుంబ న్యాయస్థానము,వరంగల్ ఓ.పి.నెం.96/2002 లో తేదీ 20-12-2005 లో జారీచేసిన తీర్పు మరియు డిక్రీలను, వాది-భార్య శిరంగి శ్రీలత సవాలు చేసెను.
హిందూ ఆచార వ్యవహారము ప్రకారము వాది - భార్య మరియు ప్రతివాది-భర్త తేదీ.08-11-1997 లో వరంగల్ రామలింగేశ్వర స్వామి గుడిలో వివాహము చేసుకొనినారు అనునది, క్లుప్తముగా వ్యాజ్యములోని అంశము. వారి వివాహకాలంలో శ్రీ చైతన్య మరియు శిరగని రణధీర్ లు పుట్టినారు.ఏది ఏమైనా, రణధీర్ పుట్టిన తరువాత, క్రూరత్వము తో మరియు చిన్న చిన్న విషయముల పై భార్య, భర్తను హింసించుట మొదలు పెట్టినది.భారత శిక్షాస్మృతి, 498 – ఎ సెక్షన్ క్రింద, ఆమె భర్త మరియు అతని కుటుంబ సభ్యుల పై కేసు నమోదు చేసినది. నేర విచారణ పెండింగ్ లో ఉండగా కూడా, ప్రతివాది- భర్త భార్యతో వివాద పరిష్కారము కొరకు చాలా ప్రయత్నము చేసెను, కానీ ప్రయత్నము విఫలమైనది.వాది-భార్య, ఆగష్టు 2000 లో ప్రతివాది-భర్తను విడిచి వెళ్ళిపోయినది.ప్రతివాది-భర్త ప్రకారము, ఎటువంటి పద్దతి లేక కారణము లేకుండగానే వాది – భార్య, తన నుండి దూరంగా ఉంటున్నది.అందువలన క్రూరత్వము మరియు విడిచి వెళ్లిపోవుట అను కారణముపై విడాకులు అర్జీ దాఖలు చేయబడినది.

తన వ్యాజ్యమును బలపర్చుకొనుటకు ప్రతివాది-భర్త, ఇద్దరు సాక్షులను ప్రశ్నించెను,మరియు మూడు దస్రాలను ప్రవేశపెట్టెను. తన వంతుగా వాది-భార్య ముగ్గురు సాక్షులను ప్రశ్నించెను, కానీ ఎటువంటి దస్త్రాలను సమర్పించలేదు.ఇరు పక్షాలను అలకించిన తరువాత, గౌరవ కుటుంబ

న్యాయస్థానము ప్రతివాది– భర్త పక్షమున, సవాలు చేయబడిన తేదీ 20–12–2005 నాటి తీర్పు మరియు డిక్రీ ద్వారా, విడాకులు మంజూరైనది.అందువలన, ఈ న్యాయస్థానము ముందుకు ఈ అప్పీలు వచ్చియున్నది.

వాది తరపున, గౌరవ న్యాయవాది శ్రీ బల్లా రవీంద్రనాథ్, ఈ న్యాయస్థానము సమక్షమున ఈ క్రింది వాదనలను లేవనెత్తేను.మొదటిది, వాది–భార్యను మరియు ఇద్దరు పిల్లలకు మనోవర్తి చెల్లించవలెనని, ప్రతివాది–భర్తను ఆదేశించిన కుటుంబ న్యాయస్థాన ఉత్తర్వులు ఉండగా అట్లు చేయుటను ఆయన తిరస్కరించెను. గౌరవ న్యాయవాది ప్రకారం, భర్తపై, భార్య క్రూరత్వము చూపించలేదని,భర్తే భార్య పై క్రూరత్వము చూపినాడు.

రెండవది,క్రూరత్వమునకు గురైనది తాను మాత్రమేయని, తన సాక్ష్యములో వాది–భార్య పేర్కొనినది, భర్త నుండి దూరముగా ఉండుటకు ఆమె నమ్మదగిన కారణములను పేర్కొనినది.అందువలన, భర్త యొక్క సహచర్యము విడిచిపెట్టు ఉద్దేశ్యము ప్రస్పుటముగా కనిపించుటలేదు.అందుచేత, ప్రతివాది– భర్త పక్షములో విడాకులు డిక్రీ మంజూరు నిర్ణయములో గౌరవ కుటుంబ న్యాయస్థానము న్యాయమైనదికాదు.

మరొక ప్రక్క, భారత శిక్షాస్మృతి, 498–ఎ సెక్షన్ క్రింద ఇట్టి నేరము పై భార్య దాఖలు చేసిన వ్యాజ్యము ప్రతివాది నిర్దోషియని పేర్కొనుటలో ముగిసినదని, ప్రతివాది గౌరవ న్యాయవాది వాదించెను. కట్నము కోరినట్లుగా భార్య, తప్పుడు మరియు అల్ప బుద్ధితో వ్యాజ్యము వేసిన ఈ భార్య యొక్క చర్య భర్తను క్రూరత్వమునకు గురిచేయుటకు సమానమైనది.

అందువలన, ప్రతివాది భర్తకు అనుకూలముగా విడాకులు మంజూరుచేయుటలో గౌరవ విచారణ న్యాయస్థానము, న్యాయమైనదే.

కుటుంబ న్యాయస్థానము ఆదేశించినట్లు, ప్రతివాది–భర్త, భార్యను పోషించినట్లైతే కూడా తనకు రావాల్సిన మనోవర్తిని నిశ్చయపర్చుటకు, వాదికి చాలినన్ని ప్రత్యమ్న్యాయ పరిహారములున్నవి.

కక్షిదారుల యొక్క గౌరవ న్యాయవాదుల వాదనలను విన్నారు, సవాలు చేయబడిన ఉత్తర్వు పరిశీలించబడినది.

ఒప్పుకున్నట్లుగానే, భారత శిక్ష్యాస్మృతి, 498–ఏ విభాగము క్రింద, నేరముపై వాది– భార్య నేర సంబంధిత వ్యాజ్యము వేసియుండును. ఆమె భర్త మరియు ఆమె అత్త మామల కుటుంబము, రూ.50,0000/–లు అదనపు కట్నముగా కోరినట్లుగా, ఆమె నిందారోపణ చేసియుండెను. ఏది

ఏమైనా, అ వ్యాజ్యము దోషము లేదని ముగియుట వలన, పేర్కొనిన నిందారోపణను ఆమె నిరూపించలేకపోయినదని స్పష్టమౌతున్నది.

భారత శిక్ష్యాస్మృతి, 498–ఏ విభాగము క్రింద, నేరముపై కట్నము కోరినట్లు అసత్య నిందారోపణను తప్పుడు మరియు అల్పబుద్ధితో వేసిన వ్యాజ్యమే భర్తను భార్య క్రూరత్వమునకు గురిచేయుటతో సరిసమానమని, ఎ జయచంద్ర మరియు అనిల్ కూమార్1 కేసులో, గౌరవ సర్వోన్నత న్యాయస్థానము, ఇతకు ముందే అభిప్రాయబడినది.

అందువలన గౌరవ కుటుంబ న్యాయస్థానము, క్రూరత్వము ఆధారముపై విడాకులు మంజూరు చేయుట,తప్పకుండా న్యాయమైనదే.

శారీరిక మరియు మానసిక క్రూరత్వమునకు గురికాబడినట్లు, వాది–భార్య పేర్కొన్నప్పటికీ దానిని గౌరవ కుటుంబ న్యాయస్థానములో నిరూపించలేకపోయినది. అందువలన, తాను భర్త సహచర్యమును విడిచి పెట్టుటకు తనకుసరియగు కారణములున్నవని, వాది –భార్య పేర్కొనుట న్యాయమైనదికాదు.

1 ఎ.ఐ.ఆర్. 2005 ఎస్.సి. 534 అందువలన, ప్రస్తుత కేసులో విడిచి వెళ్లిపోవుట నిరూపించబడినది.ఆ కారణముగా గౌరవ కుటుంబ న్యాయస్థానము, విడిచి వెళ్లిపోవుట అను కారణము మీద కూడా, విడాకులు మంజూరు చేయుటలో న్యాయపూర్వక నిర్ణయమే.

గౌరవ కుటుంబ న్యాయస్థానము ఆదేశించినట్లు, ప్రతివాది–భర్త,వాది– భార్యకు మనోవర్తి చెల్లించనట్లైతే, తనకు రావాల్సినయున్న మనోవర్తిని నిశ్చయపర్చుటకు, వాదికి చాలినన్ని చట్టపరమైన పరిహారములు ఉన్నవి.

పైన తెలియ పర్చబడిన కారణముల వలన, ప్రస్తుత వ్యాజ్యములో ఈ న్యాయస్థానమునకు ఎటువంటి విశిష్టత కనిపించుటలేదు, ఇది ఇందుమూలముగా కొట్టివేయబడినది. ఖర్చులు లేవు. పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే మూసివేయబడతాయి.

**శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ న్యాయమూర్తి**

**టి. అమర్ నాథ్ గౌడ్, న్యాయమూర్తి**

**తేదీ: 11.02.2019**